"నాకు అదీ అవసరం లేదుగా" అన్నాడు దుర్గాదాస్ ఉదాసీనంగా.

"మొత్తం పాతిక రూపాయలు పోగయినాయి. ఈ డబ్బు ఎవరి పేరున డిపాజిట్ చేద్దాం ?" అడిగాడు వినోదరావు

"ఇంకెవరి పేరునో ఎందుకు గురూ ? నీ పేరునే వుంచు" అన్నాడు ఫరీద్.

వినోదరావు తల వూపాడు నవ్వి

*   *   *

"ఏమిటింత ఆలస్యం ?" అడిగింది జయలక్ష్మి పూల పొట్లాం అందుకుంటూ.

"పయ్ ; పతి ఫస్టూ మాకు పండుగ రోజు సెకండ్ షో చూసి గాని ఇల్లు చేరం. ఆ అలవాటుకి ఇప్పుడు స్వస్తి చెప్పాం" అన్నాడు వినోదరావు.

జయలక్ష్మి నవ్వింది. బుగ్గలు రెండూ సొట్టలు పడ్డాయి. కళ్ళు అరవమూతలయినాయి.

వినోదరావు గుండె వేగంగా కొట్టుకుంది. ముందుకు వంగబోయి బ్లాక్ అండ్ వైట్ గుర్తుకు వచ్చి బాత్‌రూమ్ వైపు పరుగెత్తాడు.

"ఏమిటి రాణీగారు ఉత్సాహంగా వున్నట్లున్నారు" అడిగాడు వినోదరావు జయలక్ష్మిని దగ్గరకు లాక్కుంటూ.

"ఏంలేదు..." అంది జయలక్ష్మి నవ్వి.

"ఊహూం నువ్వు ఏమీ లేదంటే నమ్మను. నువ్వేదో కోరుకోవాలనుకుంటున్నావు. అదేమిటో చెప్పెయ్ !" అన్నాడు వినోదరావు వరాలిచ్చే విష్ణుమూర్తిలా శయనించి.

"మీకు తెలుసు. నాది ఒకే ఒక్క కోరిక నగలు-చీరెలు అడగను మిమ్మల్ని. మద్రాస్, హైదరాబాదు వెళ్ళాలి ఎన్టీఆర్‌ని, ఏ. ఎన్. ఆర్‌ని షూటింగ్‌లో చూడాలి. బొంబాయి వెళ్ళాలి. ధర్మేంద్ర, సంజీవ్ కుమార్, అమితాబ్ బచ్చన్ లని షూటింగ్‌లో చూడాలి. అంతే...! నా కోర్కె తీర్చరూ?" అంది తమలపాకు చిలక వినోదరావు పెదవులకు అందిస్తూ.

ఆ చిలకతోపాటు చిలకల కొలికి చిగురాకు వేళ్ళు కొరికాడు సరస మెరిగిన వినోదరావు.

"అబ్బ ! ఏమిటిది ?"

నవ్వుతూ చేతులు బిగించాడు వినోదరావు.

"లైటు" అంది జయలక్ష్మి.

*   *   *

"అలా వున్నావేం ?" అడిగారు నలుగురు మిత్రులు.

వినోదరావు మొహం పాడైపోయిన ట్యూబ్ లైట్‌లా వున్నది. "ఏం లేదు బ్రదర్ ! జయని పుట్టింటికి పంపక తప్పేట్టు లేదు" అన్నాడు నీరసంగా.

"ఎందుకని ?" అడిగారు నలుగురూ ఒకరి నొకరు చూసుకుని.

"డాక్టర్ థర్మంత్ అనీ, బాగా వీక్‌గా ఉందనీ పనులూ అవీ చేయవద్దని రెస్టు తీసుకోమని సలహా ఇచ్చి ఓ లిస్టు టానిక్స్ వ్రాసి ఇచ్చిందట ! జయలక్ష్మిని ఇక్కడే కూర్చోబెట్టి చేసేవారు ఎవరు ? మా బామ్మ అసలే ముసల్ది, పైగా జబ్బు మనిషి. ఏం చేస్తుంది ? జయలక్ష్మిని పుట్టింటికి పంపక తప్పేట్టు లేదు..." అన్నాడు వినోదరావు నీరసంగా.

"అదేమిటి ? నువ్వు జాగ్రత్త పడినట్లున్నావ్ గదా ?" అడిగాడు నిరంజన్ అనుమానంగా.

"ఎక్కడో పొరబాటు జరిగి వుండాలి ! దిందుకైనా మంచిది, మీరు ఇంకా జాగ్రత్త పడండి. కన్సల్ట్ ఎనీ ఫామిలీ ప్లానింగ్ డాక్టర్ !" అన్నాడు వినోదరావు

నలుగురూ మాట్లాడలేదు. వినోదరావు అందరి వైపు చూశాడు.


"నన్నేం చేయమంటారు?" అని అడిగాడు.

"నీకేం సలహా ఇవ్వగలం ? నువ్వే మాకు గురువ్వి ! సరే జరిగిందేదో జరిగిపోయింది, ఆమెన్ని పుట్టింటికి పంపెయ్ ! ఆదివారాలు వెళ్ళు. ఇప్పటివరకు మనం దాచింది ఎలాగో వుండనే వున్నది. ఇకముందు అలాగే రెగ్యులర్‌గా దాచుదాం. పైన పదో పరకో నువ్వు ఎక్కువదాము మన కో-ఆపరేటివ్ బ్యాంక్ లోని బ్యాలెన్స్‌కి నువ్వే బోణీకొట్టు ! అపైన ఏదైనా సహాయం కావల్సివస్తే మేమందరం వుండనే వున్నాం !" అన్నాడు చిన్నారావు.

"థాంక్స్ .. థాంక్స్ ..." అన్నాడు వినోదరావు. ఆ పైన వారం వారం అతను అత్తవారి వూరు వెళ్ళివస్తూనే వున్నాడు. ఆరు నెలలు గడిచిపోయేయి. ఆ నెల చందాలు కూడా బ్యాంక్‌లో చేరాయి.

"ఫ్రెండ్స్ ! మీ అందరి అనుమతితో నేను బ్యాంక్‌లో నుంచి వెయ్యిరూపాయలు విత్‌డ్రా చేసుకుంటున్నాను. ఈ నెలలో ఎప్పుడో ఒకప్పుడు జయలక్ష్మిని పురిటికి తీసుకురావల్సి వస్తుంది. నా జీతంలో కూడా మరో మూడువందల-కొన్ని బాకీలు ఇవ్వటం ఆపి, జాగ్రత్త చేస్తున్నాను" అన్నాడు వినోదరావు.

"గుడ్ ! పొసీడ్! విష్ యూ బెస్టాఫ్ లక్! భావి భారత ప్రధాని కాగల కొడుకు పుట్టా



## పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు, లభించును. కోరినవారికి ధరలపట్టి పంప బడును. హింది లేక ఇంగ్లీషులో వ్రాయండి.

**Shree Jagdamba Bhawan (A.M.)** SONEPAT.131001.

## తెలుగు పుస్తకాలు

| | |
|---|---|
| కాశీరామేశ్వర మజిలీ కథలు | రు. 15/- |
| గృహ వైద్యదీపిక 280 రోగాలకి | రు. 10/- |
| కొక్కోకము (కామసూత్రాలు) | రు. 10/- |
| అనుభవ వైద్యం అన్ని రోగాలకి | రు. 20/- |
| వర్తక మర్మాలు (కుటీర పరిశ్రమలు) | రు. 15/- |
| టైలరింగ్ బుక్ (బొమ్మలతో) | రు. 15/- |

4 పుస్తకములకు పోస్టేజి ఉచితం.

**ఉషా బుక్ సెంటర్,**
గాంధీనగర్, తాడేపల్లిగూడెం - 1 (A.P.)



నూతనయవ్వనం పొందండి. సంతానవంతులు కండి. చర్మవ్యాధులనుండి విముక్తులు కండి. హస్తప్రయోగము వల్ల కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నది అగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారం భీమవరం షణ్ముఖలాడ్జినందు ఉ|| 9 నుండి సా|| 6-30 వరకు క్యాంపు కలదు.

డా|| డి. మార్కండేయులు ఆయుర్వేద క్లినిక్
గుడివాడ - 521301

## నెరుస్తున్న వెంట్రుకల సమస్యకు శాశ్వత పరిష్కారం.

సూపర్
# వాస్మాల్ 33



కేవలం 3 రోజులలో తెల్ల వెంట్రుకలను పూర్తిగా సహజంగా నల్లగా మార్చి వేస్తుంది.
కలపతలలాంటి వెతలిక లేవు.
మీ వెంట్రుకల రంగును మార్చుకోడానికి ఒకటే అద్భుతమైన మార్గం—సూపర్ వాస్మాల్ 33!
శీఘ్రము-పరీక్షతో కూడిన సూపర్ వాస్మాల్ 33తో
మీ వెంట్రుకలకు మళ్ళీ నిగనిగలాడే నలుపు నివ్వండి

హెర్బల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
పో. బా. బాక్స్ 1192
బొంబాయి 400 001

national-156-A Tel.

# పంచపాండవులు — ఫామిలీ ప్లానింగ్

అని ఆశిస్తున్నాం; ఆశీర్వదిస్తున్నాం ..." అన్నారందరూ.

మళ్ళీ థాంక్స్ చెప్పాడు వినోదరావు ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ. ఆ తరువాత — రెండురోజుల తరువాత మామగారి నుంచీ ఉత్తరం వచ్చిందని, వెడుతున్నాను అనీ చెప్పాడు వినోదరావు మినిమమ్ బ్యాలెన్స్ చూపుతున్న బ్యాంక్ పాస్ బుక్ చిన్నారావుకి అందించాడు.

* * *

ఐదోరోజున చిన్నారావు పేర కవరొకటి వచ్చింది. అది వినోదరావు వ్రాసింది.

"మై డియర్ ఫ్రెండ్స్!

క్షమించాలి! నే నిప్పుడు బొంబాయికి ట్రైన్ ఎక్కుతూ ఈ కవరు మీకు పోస్ట్ చేస్తున్నాను. చేరేసరికి మేము బొంబాయిలో వుంటాము.

నా ప్రియమైన మిత్రులారా! మీకు ద్రోహం చేశాను; మోసం చేశాను క్షమించాలి మీరు. నా భార్య — నా ప్రాణం జయలక్ష్మి నగలు, చీరలూ కోరలేదు నన్ను. ఒక్కటే కోరిక బొంబాయి, మద్రాస్, హైదరాబాదు లలో తన అభిమాన నటుల చిత్రాల షూటింగ్స్ చూడాలని కోరింది. ఆ కోరిక ఏలాగైనా తీర్చాలనుకున్నాను. అంతే! పథకం వేశాను, అదే మన పంచపాండవుల ఫామిలీ ప్లానింగ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ స్కీమ్!

నా భార్య కడుపుతో లేదు. అలా నాటక మాడాను. ఆమె ఇక్కడే వుంటే రహస్యం బయట పడుతుందని భయంతో పుట్టింటికి పంపేశాను. వారం వారం నేనే వెళ్లేవాడిని.

మరో రెండేళ్ల వరకు పిల్లల్ని కనే ఆలోచన లేదు మాకు...నేను వాడుకుంటున్న ఈ వెయ్యి రూపాయలు త్వరలో నెలకి కొంత చొప్పున తిరిగి మన కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో డిపాజిట్ చేసేస్తాను.

బొంబాయి నుంచి మీకు చక్కని బహు మతులు తెస్తాను.

మీ నలుగురూ నన్ను క్షమించగలరని ఆశిస్తాను.

మిత్రుడు,
వినోదరావు"